క్లుప్తంగా

యూరియా కోసం తహసీల్దార్‌కు వినతి



డొంకేశ్వర్(ఆర్మూర్): రైతులకు సరిపడా యూరియా అందడం లేదని బీఆర్‌ఎస్ నాయకులు మంగళవారం మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ నరేశ్‌కు వినతిపత్రం అందజేశారు. మండలంలోని పలు గ్రామాల రైతులకు యూరియా సమయానికి అందక పంటలు ఎదగడం లేదన్నారు. వెంటనే యూరియా తెప్పించి రైతులకు అందజేయాలని తహసీల్దార్‌ను కోరారు. ఇందులో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షులు నక్కల భూమేశ్, మాజీ ఎంపీటీసీ శ్రీకాంత్, గోక భోజారెడ్డి ఉన్నారు.

యూత్ కాంగ్రెస్ కో–ఆర్డినేటర్‌గా కిశోర్ నియామకం



డొంకేశ్వర్(ఆర్మూర్): ఆర్మూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కో–ఆర్డినేటర్‌గా డొంకేశ్వర్ మండలం నికాల్‌పూర్ గ్రామానికి చెందిన కాల కిశోర్ నియామకమయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి మంగళవారం అతనికి నియామకపత్రం అందజేశారు. పదవి ఇచ్చినందుకు నమ్మకంతో పని చేస్తానని కాల కిశోర్ అన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



బాల్కొండ: ముప్కాల్ మండలం కొత్తపల్లి గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత పదేళ్లుగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ జైడి రవి, కిసాన్ ఖేత్ మండల అధ్యక్షుడు బద్దం సాగర్‌రెడ్డి, నాయకులు మహిపాల్, లక్ష్మణ్, దేవగౌడ్, రాజేందర్, రాజారెడ్డి, కిషోర్, తిరుపతిరెడ్డి, రాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జాన్కంపేట్‌లో విద్యుత్‌శాఖ పల్లెబాట



వేల్పూర్: మండలంలోని జాన్కంపేట్ గ్రామంలో మంగళవారం జిల్లా ట్రాన్స్‌కో టెక్నికల్ విభాగం డీఈ అల్జాపూర్ రమేశ్ ఆధ్వర్యంలో విద్యుత్‌శాఖ పల్లెబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ అధికారులను సంప్రదిస్తూ సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో లైన్‌మన్ భూపతి, వీడీసీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని అరుంధతీ నగర్‌కు చెందిన బీజేపీ కార్యకర్త సనీత్ తల్లి మంగళవారం మరణించింది. బీజేపీ నాయకులు సనీత్ ఇంటికి వెళ్లి అంత్యక్రియల నిమిత్తం రూ. 15వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు మందుల బాలు, నాయకులు కంచెట్టి గంగాధర్, ఆకుల శ్రీనివాస్, ద్యాగఉదయ్, పాల్కం వేణు, కలిగోట గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

వరద ప్రభావిత గ్రామాల్లో వైద్య శిబిరాలు

బోధన్: మంజీర నది వరద తాకిడికి గురైన సాలూర మండలంలోని ఖాజాపూర్, హున్సా, మందర్నా గ్రామాల్లో ఎలాంటి వ్యాధులు ప్రబలకుండా అధికారులు చర్యలు చేపట్టారు. సాలూర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు రాజ్‌కుమార్, సిబ్బంది వైద్య హున్సా గ్రామంలో మంగళవారం సేవలందించారు.

మట్టి రోడ్డు నిర్మాణానికి రూ. 2.60 లక్షలు మంజూరు

కమ్మర్‌పల్లి: మండలంలోని కోనసముందర్ నుంచి అమీర్‌నగర్ వరకు మట్టి రోడ్డు నిర్మాణానికి రూ. 2.60 లక్షలు మంజూరైనట్లు కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు పడిగెల ప్రవీణ్‌రెడ్డి తెలిపారు. నిధులు మంజూరు చేయించిన కాంగ్రెస్ నేత సునీల్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

వైఎస్సార్‌కు ఘన నివాళి



జాకోరా హైస్కూల్లో విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



ముప్కాల్ మండలం రెంజర్లలో వైఎస్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



డొంకేశ్వర్ మండల కేంద్రంలో ..

సాక్షి, నెట్‌వర్క్ : బోధన్, బాల్కొండ, ఆర్మూర్, బాన్సువాడ నియోజకవర్గాల్లో మంగళవారం దివంగత సీఎం వైఎస్‌రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ నాయకులు, వైఎస్‌అభిమానులు వైఎస్సార్‌చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వైఎస్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.



బోధన్‌లోని అచన్‌పల్లి వద్ద.. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



రామన్నపేట్‌లో ..



మెండోరాలో ..



ఏర్గట్లలో..



ఆలూర్‌లో వైఎస్సార్ విగ్రహానికి ..



నందిపేటలో ..



హసాకొత్తూర్‌లో ..

డబుల్ ఇళ్లను పరిశీలించిన పీడీ



మెండోరాలో డబుల్ ఇళ్లను పరిశీలిస్తున్న హౌసింగ్ పీడీ, ఎంపీడీవో, తహసీల్దార్

బాల్కొండ: మెండోరాలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లను హౌసింగ్ పీడీ పవన్‌కుమార్ పరిశీలించారు. అసంపూర్తిగా ఉన్న ఇళ్ల వివరాలను , ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. డబుల్ బెడ్‌రూం కాలనీలో మురికి కాలువలను పరిశీలించారు. అసంపూర్తిగా ఉన్న ఇంటి నిర్మాణాలు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. తహసీల్దార్ సంతోష్‌రెడ్డి, ఎంపీడీవో లక్ష్మణ్, తదితరులున్నారు.

17 నుంచి మండల స్థాయి క్రీడలు

వేల్పూర్: వేల్పూర్ హైస్కూలులో ఈనెల 17 నుంచి 19 వరకు మండలస్థాయి ఉన్నత పాఠశాలల క్రీడాపోటీలు జరుపనున్నట్లు ఎంఈవో రేణుక, క్రీడల కన్వీనర్ రాజన్న,ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎం.రాజేందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీలు జూనియర్స్, సబ్‌జూనియర్స్ స్థాయిలో బాలికలు, బాలుర విభాగాలలో నిర్వహిస్తామని వెల్లడించారు.

వంద శాతం అక్షరాస్యత సాధించాలి

బాల్కొండ/పెర్కిట్/రుద్రూర్/కమ్మర్‌పల్లి: గ్రామాల్లో నిరాక్షరాస్యతను రూపుమాపి వంద శాతం అక్షరాస్యత గ్రామాలుగా తీర్చిదిద్దాలని ఆర్మూర్, ఆలూర్ మండలాల ఎంఈవోలు రాజ గంగారాం, నరేందర్ అన్నారు. ఆర్మూర్, ఆలూర్, బాల్కొండ, కోటగిరి, రుద్రూర్, కమ్మర్‌పల్లి మండల కేంద్రాల్లో మంగళవారం ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా నవ భారత్ సాక్షారత కార్యక్రమంలో భాగంగా శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఈవోలు రాజేశ్వర్, లోల శంకర్, కట్ట శ్రీనివాస్, ఆంధ్రయ్య మాట్లాడారు. స్వయం సహాయక సంఘాలలో నిరక్షరాస్యులును ఎలా గుర్తించాలో వలంటీర్లకు తెలియజేశారు. నిరక్షరాస్యులకు బోధన ఎలా చేయాలనే విషయాలపై సూచనలు ఇచ్చారు.ఈకార్యక్రమంలో ఎంపీడీవోలు శివాజీ, గంగాధర్, రాజశ్రీనివాస్, హెచ్‌ఎంలు, సాక్షారత కోర్డినేటర్లు, టీచర్లు గ్రామ సమాఖ్య వీవోఏలు తదితరులున్నారు.



ఆలూర్‌లో మాట్లాడుతున్న ఎంఈవో నరేందర్

గణనాథులకు ఘనంగా పూజలు

మాక్లూర్: మండలంలోని దాస్‌నగర్, ఆర్టీసీ కాలనీలలో మంగళవారం గణనాథుల వద్ద స్థానిక మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి, కుంకుమార్చన కార్యక్రమాలు చేపట్టారు. అలాగే మాక్లూర్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.



దాస్‌నగర్‌లో కుంకుమార్చన చేస్తున్న మహిళలు

ఎల్లలు దాటి.. గణేశుడికి పూజలు



దుబాయిలో పూజలు చేస్తున్న తెలంగాణ వాసులు



లండన్‌లో గణేశ్ విగ్రహాన్ని నిమజ్జనానికి తీసుకెళ్తున్న తెలంగాణవాసులు

బాల్కొండ: వినాయక ఉత్సవాలు ఎల్లాలు దాటి ఘనంగా కొనసాగుతున్నాయి. దుబాయిలో, లండన్‌లో కూడా వినాయక పూజలను ఘనంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం గణేశ్ నిమజ్జన ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. వారం రోజులుగా పూజలందుకున్న వినాయకుడిని నిమజ్జనం చేస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

■ **వినాయకుడి ఆకృతిలో విద్యార్థులు..**

బాల్కొండ మండల కేంద్రంలోని మదర్‌థెరిసా, వెంకటేశ్వర పబ్లిక్ పాఠశాలల విద్యార్థులు మంగళవారం వినాయకుడి ఆకృతిలో కూర్చున్న ప్రదర్శన ఆకట్టుకుంది. స్థానిక మిత్రయూత్ మండలి ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులు తమ ప్రదర్శలను ఇచ్చారు. పాఠశాల కరస్పాండెంట్ రామలక్ష్మీ, హెచ్‌ఎంలు సుబ్బారెడ్డి, నరసింహారెడ్డి , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



బాల్కొండ మండల కేంద్రంలో వినాయకుడి ఆకృతిలో కూర్చున్న విద్యార్థులు

■ **108 రకాల నైవేద్యం**

కమ్మర్‌పల్లి: మండలంలోని హసాకొత్తూర్, చౌట్పల్లి గ్రామాల్లో రెడ్డీ స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో గణనాథుడికి మంగళవారం 108 రకాల నైవేద్యం సమర్పించారు. ఈసందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.



హసాకొత్తూర్‌లో వినాయకుడి వద్ద 108 రకాల నైవేద్యాలు

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



ఆర్మూర్‌టౌన్ : భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం(ఏఐయుకేఎస్) రాష్ట్ర అధ్యక్షుడు వి. ప్రభాకర్ అన్నారు. ఆర్మూర్‌లోని కుమార్ నారాయణ భవన్‌లో మంగళవారం ఏఐయుకేఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత నెల 27న కురిసిన వర్షాలకు రాష్ట్రంలోని 82 మండలాల్లో పంటలు, నివాస గృహాలు నీటిలో కొట్టుకుపోయాయని, ప్రాణ నష్టం సైతం వాటిల్లిందన్నారు. నూతన వ్యవసాయ మార్కెట్ విధానాన్ని రద్దు చేయాలని ఈనెల 8న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఏఐయూకేఎస్ నాయకులు దేవరాం, సురేష్, రాజన్న, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి తుమ్మలను కలిసిన వినయ్‌రెడ్డి



ఆర్మూర్‌టౌన్: వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును హైదరాబాద్‌లో తన నివాసంలో మంగళవారం ఆర్మూర్ నియెజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబాగౌడ్‌లు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆర్మూర్ నియెజకవర్గంలో యూరియా పంపిణీ వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. యూరియా రైతులకు సరిపడా ఉన్నాయని, సకాలంలో అందిస్తున్నామని నాయకులు మంత్రికి వివరించారు. అలాగే నియెజకవర్గ అభివృద్ధిపై నాయకులు మంత్రితో చర్చించారు. అనంతరం మార్కెటీ చైర్మన్ సాయిబాబాగౌడ్‌ను మంత్రి సన్మానించారు. కాంగ్రెస్ నాయకులు పండిత్ పవన్, ఆశోక్, గంగాధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా దుస్తుల వితరణ

కమ్మర్‌పల్లి: మండలం హసాకొత్తూర్ జెడ్పీహెచ్‌స్ విద్యార్థులకు మంగళవారం పూర్వ విద్యార్థి ఏనుగు మనోహర్ క్రీడా దుస్తులు, పరికరాలు వితరణ చేశారు. మండల అంతర పాఠశాలల క్రీడా పోటీల్లో పాల్గొనే విద్యార్థులకు టీషర్టులు, వాలీబాల్స్ అందజేశారు. ఈకార్యక్రమంలో హెచ్‌ఎం అరుణశ్రీ, పీడీ మాధురి పాల్గొన్నారు.

డ్రంకన్ డ్రైవ్‌లో ఇద్దరికి జైలు

నవీపేట: డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడ్డ ఇద్దరికి మెజిస్ట్రేట్ నూర్జహాన్‌బేగం జైలు శిక్ష విధించినట్లు ఎస్సై తిరుపతి మంగళవారం తెలిపారు. రెండో సారి డ్రంకన్ డ్రైవ్‌లో దొరికిన నవీపేటకు చెందిన చాంద్‌పాషాకు 8 రోజులు, రెంజల్ మండలం దండిగుట్టకు చెందిన వేముల రాజుకు 2 రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల ధర్నా



నందిపేటలో మాట్లాడుతున్న జెడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు



వేల్పూర్ క్రాస్‌రోడ్డు జాతీయ రహదారిపై ధర్నా చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

సాక్షి, నెట్‌వర్క్ : కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణను సీబీఐకి అప్పగించడాన్ని నిరసిస్తూ బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు బాల్కొండ, ఆర్మూర్, బాన్సువాడ నియోజకవర్గాల్లో పలు చోట్ల మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు కాంగెస్ పార్టీ, బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నందిపేట మండలకేంద్రంలో జెడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు మాట్లాడుతూ అభివృద్ధి చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షతో కాళేశ్వరం విచారణను సీబీఐకి అప్పగించిందని విమర్శించారు. నందిపేటలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను కాంగ్రెస్ నాయకులు దహనం చేశారు. పోలీసులు బీఆర్‌ఎస్ నాయకుల ఆందోళనను విరమింపజేశారు.



వర్నిలో..



కోటగిరిలోని ప్రధాన చౌరస్తాలో..



ఆర్మూర్‌లో నిజాంసాగర్ కెనాల్ వద్ద ..

నష్టపరిహారం ప్రకటించకుంటే ఉద్యమిస్తాం

బోధన్: భారీ వర్షాలు, వరద కారణంగా దెబ్బతిన్న పంటలకు తక్షణమే పంట నష్ట పరిహారం ప్రకటించకుంటే ఉద్యమిస్తామని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య అన్నారు. మంగళవారం సాలూర మండలంలోని ఖాజాపూర్,హున్సా, మందర్నా గ్రామాల శివారులో మంజీర నది వరద నీట మునిగి దెబ్బతిన్న పంటల పొలాలను నాయకులతో కలిసి పర్యటించి పరిశీలించారు. ఆయా గ్రామాల్లో రైతులతో మాట్లాడారు. ఎకరానికి రూ.50 వేల చొప్పున నష్ట పరిహారం రైతులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. పంటరుణాలను మాఫీ చేయాలన్నారు. సంఘ జిల్లా ప్రతినిధులు చిన్న పర్వయ్య, పీరోల్ల పోశెట్టి, సూర్య విఠల్, అర్సపల్లి సాయిలు, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, ప్రజా సంఘాల డివిజన్, మండల ప్రతినిధులు ఆర్.గౌతం కుమార్, పోశెట్టి, జైరాం, సాయినాథ్, లక్ష్మణ్, అరుణ్, శివకుమార్, గంగారాం, మారుతి తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

రెంజల్(బోధన్): మండలంలో ఎస్సై చంద్రమోహన్ ఆధ్వర్యంలో మంగళవారం సిబ్బంది ద్విచక్ర వాహనాల తనిఖీ చేపట్టారు. డ్రైవింగ్ లైసెన్స్, వాహన ధృవీకరణ పత్రాలు లేని వారికి జరిమానాలు విధించారు. ద్విచక్ర వాహనాదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు.

సీసీ డ్రైయినేజీ పనులు ప్రారంభం

నందిపేట్(ఆర్మూర్): మండలంలోని కుద్వాన్‌పూర్ గ్రామంలో మంగళవారం సీసీ డ్రైయినేజీ పనులను కాంగ్రెస్ నాయకలు ప్రారంభించారు. రూ. 10 లక్షల నిధులతో గ్రామంలోని పలు వాడలలో పనులను చేపడుతున్నట్లు ఆర్మూర్ నియోజవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బైండ్ల ప్రశాంత్ తెలిపారు. నాయకులు గుండు హరీశ్, తుక్కన్న, తాబ్రేష్, మాజీ సర్పంచ్ ధర్మన్న, ముజ్జు, ముస్తక్ తదతరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

బోధన్: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సుషోషిత్ గ్రామ పంచాయతీ అభియాన్ కార్యక్రమం కింద ఎంపికైన ఎడపల్లి మండలంలోని దుబ్బాతండా అంగన్‌వాడీ కేంద్రం, గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని మంగళవారం ఐసీడీఎస్ విభాగం కేంద్ర బృంద సభ్యులు సందర్శించారు. బృందంలో రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన ఐసీడీఎస్ డిప్యూటీ డైరెక్టర్ ఓం ప్రకాశ్, సీడీపీవో రావత్‌రామ్, జిల్లా ఐసీడీఎస్ పీడీ రసూల్‌బీ ఉన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో విద్యాబోధన, గర్భిణులు, బాలింతలకు అందిస్తున్న సేవలను పరిశీలించారు. బోధన్ సీడీపీవో పద్మ, సూపర్‌వైజర్ సావిత్రి తదితరులున్నారు.



కూరగాయలు సాగుచేసే రైతులకు రాయితీ

వేల్పూర్: మండలంలో కూరగాయలు సాగుచేసే రైతులు ప్రభుత్వం ఇచ్చే 40 శాతం రాయితీ కోసం దరఖాస్తు చేసుకోవాలని ఏఈవో స్నేహశ్రీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. టమాట, మిరప, వంకాయ, బెండ, చిక్కుడు, తీగజాతి కూరగాయలు సాగుచేసే రైతులకు 40 శాతం కింద ఎకరానికి రూ. 9600, ఉల్లి రైతులకు ఎకరానికి రూ. 8 వేల రాయితీ లభిస్తుందని చెప్పారు. పట్టా పాస్ బుక్, ఆధార్‌కార్డు, బ్యాంకు అకౌంటు జిరాక్సులు, పాస్‌పోర్టు సైజు ఫొటోతో మోర్తాడ్ ఉద్యానశాఖ అధికారి సుధీర్‌రాజ్‌కు దరఖాస్తు చేసుకోవాలని, 9440728403 నంబరులో సంప్రదించాలన్నారు.

సంక్షిప్తం

జిల్లా యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కో–ఆర్డినేటర్‌గా అబ్బోల్ల శ్రీకాంత్



రెంజల్(బోధన్): యువజన కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా కో–ఆర్డినేటర్‌గా రెంజల్ మండలం పేపర్‌మిల్ గ్రామానికి చెందిన అబ్బోల్ల శ్రీకాంత్ నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంచార్జి మను జైన్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా అబ్బోల్ల శ్రీకాంత్ మాట్లాడుతు తన నియామకానికి కృషి చేసిన నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షుడు విపుల్‌గౌడ్, రాష్ట్ర సోషల్ మీడియా ఇన్‌చార్జి నరాల నిహార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే సంక్షేమ, అభివృద్ధి పథకాలను సోషల్ మీడియా ద్వార ప్రచారం నిర్వహిస్తానని పేర్కొన్నారు. శ్రీకాంత్ నియామకంపై యూత్ కాంగ్రెస్ నేతలు కార్తీక్‌యాదవ్, గైని కిరణ్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

6న మండల పరిషత్తు మడిగెల వేలం

వేల్పూర్: వేల్పూర్ మండల పరిషత్తు వద్ద నిర్మించిన 5 మడిగెలు వాణిజ్యపరమైన అవసరాలకు కిరాయికి ఇవ్వడానికి ఈనెల 6న వేలంపాట నిర్వహించనున్నట్లు ఎంపీడీవో బాలకిషన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగలవారు మండల పరిషత్తు కార్యాలయంలో సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.

షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ హామీని నిలబెట్టుకోవాలి

బోధన్: అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వ ఇచ్చి న హామీకి కట్టుబడి నిజాంషుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలని వివిధ రాజకీయ పార్టీల బోధన్ యువనాయకులు డిమాండ్ చేశారు. వీరు బోధన్ యువత పేరుతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని ఎన్డీఎస్ఎల్ ఎ దుట నాయకులు నినాదాలు చేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ విషయంలో రైతులు, కార్మికులకు మోసం చేస్తే సహించేది లేదని పేర్కొన్నారు. కార్మికులకు రావాల్సిన బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని, స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని పేర్కొన్నారు. నిజాం షుగర్ ఫ్యాక్ట రీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు అడ్లూరి శ్రీనివాస్, బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కురుమ, అసెంబ్లీ ఇన్‌చార్జి నీరడి రవి ,బీజేపీ,ఆమ్‌ఆద్మీ, బీఆర్‌ఎస్ నాయకులు కందికట్ల వాసు, జునైద్ అహ్మద్, ప్రవీణ్‌జాదవ్, కార్మిక నాయకుడు రవి శంకర్‌గౌడ్, ఏఐఎస్‌బీ జిల్లా కన్వీనర్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

శస్త్ర చికిత్స కోసం ఎల్‌వోసీ అందజేత

రుద్రూర్ : మండల కేంద్రానికి చెందిన అప్పన్న మోకాల మార్పిడి శస్త్ర చికిత్స కోసం సహకరించాలని ఇటీవల ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డికి విన్నవించారు. ఎల్‌వోసీకి దరఖాస్తు కోసం చేసుకున్నారు. సీఎంఆర్‌ఎఫ్ కింద రూ. 80 వేల ఎల్‌వోసీ మంజూరు కావడంతో కాంగ్రెస్ నాయకులు మంగళవారం అప్పన్నకు ఎల్‌వోసీ పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోట అరుణ్ కుమార్, మాజీ జడ్పీటీసీ నారోజి గంగారాం, సింగిల్ విండో మాజీ చైర్మెన్ పత్తి రాము, ఏఎంసీ డైరెక్టర్ పార్వతి ప్రవీణ్ అక్కపల్లి నాగేందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.